## ప్రజా తీర్పును శిరసావహిస్తాం



అబిడ్స్, డిసెంబర్ 3 : గోషామహల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీకి దిగిన తానకు ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తున్నట్లు నంద కిశోర్ వ్యాస్ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా నడుచుకుని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి పాటు పడతానన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి గాను అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. పార్టీ కార్యకలాపాలను నియోజకవర్గంలో విస్తరించి పార్టీని మరింత పటిష్ట పరిచి ప్రజల మద్దతును పొందుతామన్నారు.



గోషామహల్ నుండి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన రాజా సింగ్ ప్రజల సమస్యలు అసెంబ్లీలో వినిపిస్తానని, అధిష్టానం ఆదేశిస్తే కేంద్ర రాజకీయాల్లోకి వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనను గెలుపొందిన సందర్భంగా కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్,రాఖేశ్ జైస్వాల్,లాల్ సింగ్, సీనియర్ నాయకులు కృష్ణ, గణేశ్,క్రాంతి అభినందించారు. **- సుల్తాన్‌బజార్, డిసెంబర్ 3**

### గోషామహల్‌లో 21,312 ఓట్ల

## మెజార్టీతో రాజాసింగ్ విజయం



ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద రాజాసింగ్‌తో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, నాయకులు గోవింద్‌రాఠి

అబిడ్స్, డిసెంబర్ 3 : గోషామహల్ బీజేపీ అభ్యర్థి రాజాసింగ్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌పై 21,312 ఓట్ల మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధించారు.ఆదివారం కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. నియోజకవర్గంలో మొత్తం 2,70,623 ఓట్లు ఉండగా పోలైన 1,49,857 ఓట్లను 14 టేబుళ్ల ద్వారా 17 రౌండ్లలో లెక్కింపు చేపట్టి రాజాసింగ్ విజయం సాధించడంతో రిటర్నింగ్ అధికారి వి.విక్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. రాజాసింగ్‌కు 79,951 ఓట్లు పోల్ కాగా బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌కు 58,639 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీత ముదిరాజ్‌కు 6,209 ఓట్లు పోలయ్యాయి. స్వతంత్ర్య అభ్యర్థులకు పదుల సంఖ్యలో మాత్రమే ఓట్లు పోలయ్యాయి.

### బీఆర్ఎస్‌కు ద్వితీయ, కాంగ్రెస్‌కు తృతీయ స్థానం..

ప్రధాన పోటీ బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చోటు చేసుకున్నది. కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీత ముదిరాజ్ తృతీయ స్థానంలో నిలిచారు. పోటీలో ఉన్న మిగతా పార్టీల అభ్యర్థులు, స్వతంత్రుల అభ్యర్థుల ఓట్లు మూడంకెలు దాటలేదు.

# పాతనగరంలో ఎంఐఎం జెండా

చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 3 : చాంద్రాయణగుట్ట మజ్లిస్ అభ్యర్థి అక్బరుద్దీన్ ఒవైసీ భారీ మెజార్టీతో గెలిచారు. తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డిపై ఆయన 81,660 ఓట్ల తేడాతో విజయం సాధించారు. నిజాం కళాశాలలో ఏర్పాటు చేసిన కౌటింగ్ కేంద్రంలో ఫలితాలను వెల్లడించారు. మొదటి నుంచి అన్ని రౌండ్లలో అక్బరుద్దీన్ ఒవైసీ సత్తాచాటారు. మొత్తం 21 రౌండ్లు ముగిసే వరకు అక్బరుద్దీన్ ఒవైసీకి మొత్తం 99,776 ఓట్లు పోలైయ్యాయి. రెండో స్థానంలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డికి 18,116 ఓట్లు పోలైయ్యాయి. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థి కొడి మహేందర్‌కు 16,414 ఓట్లు పోలైయ్యాయి. నాలుగో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి బోయ నాగేశ్ 14, 589 ఓట్లు వచ్చాయి. నోటాకు 1,456 ఓట్లు పోలయ్యాయి.

### ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యేగా రికార్డ్..



గుట్ట మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ

రాజకీయ కుటుంబ నేపథ్యంలో రాజకీయాల్లోకి వచ్చిన అక్బరుద్దీన్ ఒవైసీ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ అడుగుజాడల్లో ముందుకు నడిచారు. మొదటి సారిగా 1999లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి సమీప అభ్యర్థి,ఎంబీటీ వ్యవస్థాపకుడు అమనుల్లాఖాన్‌పై గెలిచారు. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. ఇప్పటి వరకు ఐదుసార్లు ఎన్నికైన ఆయన 2023లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారు.



బహదూర్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే మొబీన్

చార్మినార్, డిసెంబర్ 3 : శాసనసభ ఎన్నికల్లో ప్రజలు విభిన్నమైన తీర్పునిచ్చారు. ఓ వైపు బీఆర్ఎస్ ప్రభుత్వంపై సానూభూతి ఓట్లతో తమ మద్దతు అందించినా స్థానిక ప్రాభల్యం బహదూర్‌పుర, చార్మినార్ నియోజకవర్గాల్లో ఎన్నికలపై స్పష్టమైన తీర్పు అందించారు. బహదూర్‌పుర నియోజకవర్గంలో రెండు డివిజన్లు మినహా మరో 4 డివిజన్లలో ఏకపక్ష ఓటింగ్‌తో ఎంఐఎంకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ఓట్లు వేశారు.

బహదూర్‌పురలో ఎంఐఎం, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య చతుర్ముఖ పోటీ ఉన్నా , ఏకపక్షంగా ఎంఐఎంకు విజయాన్ని కట్టబెట్టారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న సానుభూతి ఒకింత బీఆర్ఎస్ అభ్యర్థి ఇనాయత్ అలీ బాక్రీకి అందించడంతో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రజా మద్దతు కూడగట్టుకున్నారు. బహదూర్‌పుర నియోజకవర్గంలో మొత్తం 3, 16, 666 ఓట్లు ఉండగా అందులో ఎన్నికల సందర్భంగా 1, 44, 094 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు 21 రౌండ్లు పాటు ఓట్లను లెక్కించారు. ఎన్నికల అధికారుల ప్రకటన మేరకు ఎంఐఎం అభ్యర్థి మొబీన్ బీఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్‌అలీ బాక్రీపై విజయం సాధించారు.పార్టీల వారీగా అభ్యర్థులకు నమోదైన ఓట్లు ఎంఐఎం 89,284, బీఆర్ఎస్ 22,398, బీజేపీ 11,575, కాంగ్రెస్ 13,890.

### చార్మినార్ నియోజకవర్గంలో..

చార్మినార్ నియోజకవర్గంలో ఎంఐఎం, బీజేపీల మధ్యన ఎన్నికల ఫలితాల్లో నువ్వా నేనా అంటూ హోరాహోరీ సాగింది. చార్మినార్ నియోజకవర్గంలో స్థిరపడిన అగర్వాల్ వర్గం బీజేపీ అభ్యర్థి మేఘారాణికి మద్దతుగా నిలిచారు. ఘాన్సీబజార్, పురానాపూల్ డివిజన్లలో బీజేపీకి అనుకూలంగా ఓట్లు నమోదైనా పత్తర్‌ఘట్టి, శాలిబండ, మొఘల్‌పుర డివిజన్లలో ఎంఐఎంకు ఏకపక్షంగా ప్రజలు మద్దతు తెలిపారు. ఎన్నికల అధికారులు 18 రౌండ్ల పాటు ఓట్లును లెక్కించారు. ఎంఐఎం అభ్యర్థి జుల్ఫీకర్‌అలీకి 50,101 నమోదు కాగా బీజేపీ అభ్యర్థి మేఘారాణికి 26,249 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు 8,874 ఓట్లు వచ్చాయి. మరో వైపు కాంగ్రెస్ అభ్యర్థి ముజీబుల్లా షరీఫ్‌కు 10,598 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎంఐఎం అభ్యర్థి మీర్ జుల్ఫీకర్ అలీ తన సమీప బీజేపీ అభ్యర్థి మేఘారాణిపై 23, 852 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న ప్రకటించి సర్టిఫికెట్ అందజేశారు.

## నాంపల్లి ఎమ్మెల్యేగా మాజిద్ హుస్సేన్



మెహిదీపట్నం, డిసెంబర్ 3 : నాంపల్లి ఎన్నికల ఫలితంలో ఉత్కంఠ పోరులో ఎంఐఎం అభ్యర్థి మహ్మద్ మాజిద్ హుస్సేన్ తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ ఫెరోజ్‌ఖాన్‌పై విజయం సాధించారు. ఆదివారం మాసాబ్ ట్యాంక్ జేఎన్ఎఫ్‌యూలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో జరిగిన ఓట్ల లెక్కింపు రౌండ్, రౌండ్‌కు మారుతున్న సమీకరణల్లో చివరి రౌండ్ వరకు గెలుపు ఇరు పార్టీలతో దోబుచులాడుకున్నది. చివరిగా 21 వ రౌండ్‌లో ఫలితం తేలింది. నాంపల్లి ఎమ్మెల్యేగా మాజిద్ హుస్సేన్ 2,175 ఓట్లతో విజయం సాధించారు. మాజిద్ హుస్సేన్‌కు 62, 063 ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ ఫెరోజ్‌ఖాన్‌కు 59,888 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 3,32,764 ఓట్లలో 1,51, 595 ఓట్లు పోలయ్యాయి.ఓట్ల లెక్కింపును 14 టేబుళ్లతో 21 రౌండ్లలో చేపట్టారు. కౌంటింగ్ ప్రారంభాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ చేపట్టారు. మొదటి 5 రౌండ్ల వరకు కాంగ్రెస్ స్వల్ప ఓట్ల మెజార్టీ ముందంజలో ఉండగా, 6 వ రౌండ్ నుంచి ఎంఐఎం 17 వ రౌండ్ వరకు ఏకధాటిగా మెజార్టీలో కొనసాగింది. ఒక 17 వ రౌండ్ తప్పించి మిగితా 4 రౌండ్లలో తిరిగి ఎంఐఎం పుంజుకున్నది. 21 రౌండ్‌లో విజయం తేలింది. బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ 15,378 ఓట్లు, బీజేపీ అభ్యర్థి రాహుల్ చంద్రకు 11,163 ఓట్లు పోలయ్యాయి.



కార్వాన్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన కౌసర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అనుచరులు

## కార్వాన్‌లో మరోసారి కౌసర్ విజయం

కార్వాన్, డిసెంబర్ 3 : ఏఐఎంఐఎం కార్వాన్ అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్ గెలుపొందారు. ఆదివారం మాసాబ్ ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 8 గంటలకు ప్రారంభకాగా.. సాయంత్రం 6 గంటల వరకు సాగింది. ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లు ఏర్పాటు చేసి 24 రౌండ్లుగా ఓట్లను లెక్కించారు. 1వ రౌండ్ నుంచి 14వ రౌండ్ వరకు ఆధిక్యత చాటిన బీజేపీ అభ్యర్థి అమర్ సింగ్ 12వ రౌండ్‌లో అత్యధికంగా 12,907 ఓట్ల ఆధిక్యం సాధించారు. 14 వ రౌండ్‌లో 3649 ఓట్ల లీడ్‌ను తీసుకున్నారు. అయితే 15వ రౌండ్‌లో 2226 ఓట్లతో తన ఆధిక్యతను ప్రారంభించిన కౌసర్ మొహినుద్దీన్ ప్రతి రౌండ్‌కు అంతకంతకు ఆధిక్యతను ప్రదర్శిస్తూ తన విజయాన్ని ఖాయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్వాన్ రిటర్నింగ్ అధికారి డి.కొమరయ్య ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌కు గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు. కార్వాన్ నియోజకవర్గంలో 3,54,905 ఓటర్లు ఉండగా 48.72 శాతం నమోదవడంతో 1,75,865 ఓట్లు పోలయ్యాయి. ఎంఐఎంకు 83,388 ఓట్లు, బీజేపీకి 41, 088, బీఆర్ఎస్‌కు 29,194, కాంగ్రెస్‌కు 18,160 ఓట్లు పోలయ్యాయి.

### శ్రీకాంత్‌చారికి నివాళి



తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాలొని అసువులు బాసిన శ్రీకాంత్‌చారి 14వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ప్రభుత్వ రంగ సంస్థల తెలంగాణ ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.దానకర్ణాచారి నివాళులర్పించారు.

**– కాచిగూడ, డిసెంబర్ 3**



నియోజకవర్గం మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాంత్‌చారి విగ్రహానికి ఆ సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. అధ్యక్షుడు నాగారం భాస్కరాచారి, వేణుగోపాలాచారి, గొట్టాల వినోద్‌చారి, శ్రీహరిచారి, సంజీవచారి, పడకంటి అంజయ్యాచారి పాల్గొన్నారు.

**– కాచిగూడ, డిసెంబర్ 3**

**IN THE COURT OF THE HON'BLE IST SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT HYDERABAD**
O.S. No. 1466 of 2018
Between:
VINAYALATHA ...Plaintiffs
AND
BOMMOJI VEENAKUMARI AND OTHERS ...Defendants
(4) Naruku devi Chouhan W/o Mukesh Kumar Chouhan,Age: 35 yrs,R/o Hno:14-11-1222,Jinsichowrahi,Kamatipura,Begumbazar,Hyderabad-500012 (T.S.)
(5) Mukesh Kumar ChouhanS/o Sampatraj Chouhan, Age: 37 yrs, R/o Hno: 14-11-1222, Jinsichowrahi, Kamatipura, Begumbazar, Hyderabad-500012 (T.S.)
Whereas the above mentioned plaintiff have filed the OS No. 1466 of 2018 for your appearance in above court ,Hence Hon'ble court order to appear before the court on 19-12-2023 at 10:30am , appear either through an advocate or in person before the Hon'ble court without fail. Otherwise matter will be decided as ex-parate.
// By Order of the court //
**Sd/-L.RAMESH KUMAR,**
ADVOCATE, HYD.

## ఆకట్టుకున్న గోదాదేవి కల్యాణం నృత్యప్రదర్శన



నృత్య కిన్నెర హైదరాబాద్ హంస పురస్కార గ్రహీత నృత్యరత్న నృత్య గురువు డా.మద్దాళి ఉషాగాయత్రి శిష్య బృందంచే గోదా కల్యాణం కూచిపూడి నృత్యరూపకం ఆదివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాకనూరి సూర్యనారాయణమూర్తి, దాసరి బాలయ్య, సాహితీవేత్త వోలేటి పార్వతీశం విచ్చేశారు. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలతో ఆడుతూపాడుతూ పెరిగిందే కానీ, యుక్తవయసు వచ్చేనాటికి ప్రేమగా మారిపోయిందన్నారు. గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేనని చెప్పారు. గోదాదేవి నృత్యరూపప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నది. కార్యక్రమంలో డా.ఆర్. ప్రభాకర్‌రావు, వాసవీ సుప్రియ పాల్గొన్నారు.

**- రవీంద్రభారతి, డిసెంబర్ 3**

## గోషామహల్ నుంచి విజయం సాధించిన రాజాసింగ్ ప్రొఫైల్



**పేరు :** టి.రాజాసింగ్
**తండ్రి పేరు :** టి.నావల్‌సింగ్
**తల్లి పేరు :** టి.రాణి బాయి
**భార్య పేరు :** టి.ఉషాబాయి
**పుట్టిన తేది :** 15-04-1977
**సంతానం :** ముగ్గురు కుమారులు, ఒక కూతురు
**కుమారులు :** టి.చంద్రశేఖర్ ఆజాద్‌సింగ్, టి.నరేందర్‌సింగ్, టి.దేవాంషుసింగ్
**కుమార్తె :** టి.సంజనాసింగ్
**రాజకీయ ప్రవేశం :** 2009 నుంచి క్రీయా శీలక రాజకీయాలు
**పోటీ :** 2009 సంవత్సరంలో మంగళ్‌హాట్ కార్పొరేటర్‌గా టీడీపీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఈ ఎన్నికలలో మూడవ సారి గెలిచి హ్యాట్రిక్ సాధించారు.